# సహకార సంఘాలను బలోపేతం చేయాలి

కడప అగ్రికల్చర్ : గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని అందుకు ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపడుతోందని సహకార మేనేజ్‌మెంట్ సంస్థ ఏపీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రమణారెడ్డి ఆధ్యక్షతన మంగళవారం ఊటుకూరులోని జిల్లా గొర్రెల అభివృద్ధి కార్యాలయంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలను లాభాల బాటలోకి తీసుకురావడానికి వీలుగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక స్వాలంబనకు పాలకవర్గం, సిబ్బంది కృషి చేయాలన్నారు. గెర్రెలు, మేకల పెంపకదారుల సంఘం చైర్మన్ అన్నెం నాగమల్లేశ్వరయ్య మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలన్నారు. జిల్లా గొర్రెల పెంపకదారుల సహకారం సంగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 134 యాక్టివ్ సొసైటీలు ఉన్నాయన్నారు. సొసైటీల అభివృద్ధికి తీసుకోవాలని చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సహకార మేనేజ్‌మెంట్ సంస్థ ఏపీ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాస్